**కథ**

"అమ్మా, నేనింక వెళ్లి వస్తాను. ఇప్పటికే వచ్చి పదిరోజులపైనే అయింది. మళ్ళీ వీలు చూసుకుని వస్తాను. మనసులో ఏ బెంగా పెట్టుకోకండి. కాలం కరుగుతున్న కొద్దీ మనసులోని బాధలు, జ్ఞాపకాలు కరిగిపోతూంటాయి. ఇదంతా సహజమే. ఏదో ఓ రోజు అందరం గతించిపోయేవాళ్లమే. పోయినవాళ్లకోసం, వాళ్లతో ఉన్న అనుబంధం, ఆత్మీయత కొద్దీ బాధపడటం సహజం. కానీ నెమ్మదిగా మరుపు బాధను పోగొట్టి మళ్లీ మనలని మనిషిని చేస్తుంది. ఎక్కువగా ఆలోచించి ఆరోగ్యం పాడుచేసుకోకండి. ఎవరి నాటకం ఎన్నాళ్లో అంతకాలం నటించక తప్పదు కదా. ఇవన్నీ మీకు తెలియనివి కావు. అయినా నాకు చెప్పాలనిపించి చెప్తున్నాను."

# బాబాయి ప్రేమ

అని అమ్మకు చెప్పి- "బయలుదేరుతానురా. ఏమైనా అవసరం అయితే తప్పకుండా ఫోన్ చెయ్యి. మొహమాట పడవద్దు. మీరూ నా బిడ్డల్లాంటివాళ్లే" అని నాతో చెప్పి బయలుదేరాడు బాబయ్య.

"పద బాబాయ్ బస్ స్టేషను దాకా దింపుతాను" అంటూ నేనూ బయలుదేరాను. అప్పటికి ఓ పదిహేనురోజుల క్రితం పరిస్థితి గుర్తు వచ్చింది నాకు.

★ ★ ★

ఇంటినుంచి బయలుదేరి నేనింకా ఆఫీసుకు వెళ్లకుండానే నాకోసం మా ఇంటినుంచి ఫోను వచ్చిందిట. మా నాన్నగారికి సీరియస్‌గా ఉందనీ, వెంటనే రమ్మని సందేశం. తిరుగుటపాలో ఇంటికి బయలుదేరాను. ఉదయంనుండీ బానే ఉన్నారు. ఇంతలో ఏమైందో నన్న ఖంగారు. ఇంట్లో అంతా హడావుడిగా వుంది. ఛాతీ నెప్పి అని పడిపోయారుట. నేను వెళ్లేసరికి ఆయన స్పృహలో లేరు. వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్లాము కానీ, ఆసరికే ప్రాణంపోయింది. ఏమిచెయ్యాలో పాలుపోలేదు. బంధువులందరికీ టెలిగ్రామ్స్ ఇచ్చాను. ఫోన్ ఉన్న వాళ్లకి ఫోన్ చేశాను. ఊళ్లో తెలిసిన వాళ్లు పెద్ద వాళ్ళు వస్తున్నారు. నెమ్మదిగా బంధువులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. మా అమ్మని నా శ్రీమతికి అప్పచెప్పి బయటపనులకి తిరుగుతున్నాను.

అదే సమయంలో వచ్చాడు బాబాయి. ఆయనను చూడగానే అంతవరకు లోలో అణుచుకున్న దుఃఖం నన్ను దాటి కన్నీటి రూపంలో బయటకు వచ్చేసింది. చాలా వాత్సల్యంతో నన్ను దగ్గరకు తీసుకున్నాడు. ఆయనా చాలా బాధపడ్డాడు. నన్ను ఇంటి దగ్గరే ఉంచి, వచ్చిన వాళ్లందరికీ తలో పని చేప్తూ, తను చేస్తూ మొత్తం కార్యక్రమం నడిపించాడు. ఆ సమయంలో ఓ పెద్దదిక్కుగా నిలబడ్డాడు. ఆయనే రాకపోతే ఏమీ చేసేవాడినో, ఎలా జరిగేదో. బంధువులందరూ వెళ్లిపోయారు. కానీ బాబాయి మాత్రం ఉండిపోయాడు.

బాబాయి అంటే మా నాన్నకు తమ్ముడు కాదు, స్నేహితుడు. చిన్ననాటినుండి కలిసి పెరిగారు. కలిసి చదువుకున్నారు. వాళ్లది సుమారు 40 సంవత్సరాల స్నేహం. తరచూ కలుసుకోనిదే తోచేది కాదు యిద్దరికీ. ఎన్ని పనులున్నా నెలకొకసారైనా పూర్తిగా ఓ రోజు కలిసి గడిపేవారు. చిన్ననాటి ముచ్చట్లు, కుటుంబ వ్యవహారాలు, రాజకీయాలు ఒకటేమిటి అన్నీ చర్చించుకునే వారు. అలాగే ఎవరికి ఏ అవసరం వచ్చినా, మనసు తెలుసుకుని పెదవి విప్పి చెప్పుకోకుండానే ఒకరికొకరు సాయం చేసుకునేవారు. నాకు ఊహ తెలిసిననాటినుండి వారి మధ్య ఏ పరిచయం, స్నేహం, ఆత్మీయత ఉండేవో, అవి ఈనాటివరకు అలానే ఉన్నాయి. నాకీ విషయం చాలా విచిత్రంగానూ, ఓ రకంగా అదృష్టంగానూ అనిపించేది. కట్టుకున్న మొగుడూ పెళ్లాలయినా అప్పుడప్పుడు ఏదో ఒక విషయంలో అభిప్రాయ భేదాలతో సతమతమవుతుంటారు. అలాంటిది వీరు ఏ విషయంలోనూ కనీసం మాటవరసకయినా విభేదించుకోవటం నేను చూడలేదు. ఇంకా విచిత్రమేమంటే వాళ్లకు కొన్ని పోలికలు కూడా కలవటంతో అంత పరిచయం లేని వాళ్లు వారిని సొంత సోదరులు అనుకునేవారు. ఉద్యోగంనుండి రిటైర్ అయిన తరువాత వారికి కలుసుకునేందుకు మరింత సమయం దొరికేది.

"ఎక్కడెక్కడ ఏమి ఉన్నాయో, డాక్యుమెంట్లు, ఆస్తి వివరాలు, అప్పుసొప్పులు ... వివరంగా తెలుసా?" అడిగాడు బాబాయ్ ... వెళతాడనగా.

"ఆస్తి అంటే ఏమి ఉంది? ఈ యిల్లు ... దస్తావేజులు బీరువాలోనే ఉంటాయి. ... అప్పుసొప్పులంటారా? నాకు తెలిసి ఈయన ఎప్పుడు ఎవరి దగ్గరా అప్పు చేయలేదు. ... ఎవరికీ అప్పు యివ్వలేదు. మీకు తెలుసు ... అప్పు తీసుకోవటం కానీ, యివ్వటం ... ఈయనకు యిష్టముండేది కాదు" అ... అమ్మ.

"ఋణశేషం ఉండడం, వీడికిగానీ, మరె...రికీ గాని మంచిది కాదు. ఎందుకైనా మం... ఓసారి బీరువాగానీ, వీడి డైరీగానీ చూస్తే మం...దిరా" -అన్నాడు బాబాయి.

"ఆయన నాకు చెప్పకుండా ఏపనీ చేసేవా... కాదు. ఏరోజు లెక్క ఆరోజు వ్రాసుకునే వా... మీరు చెప్పినట్టు ఓసారి చూస్తే మంచిదే" అని అమ్మ అనటంతో బీరువాలో ... కాను. ఇంటి దస్తావేజులు, ఏవో చిన్న ... వెండి సామాను, కొంత డబ్బు తప్ప ... లేవు.

డ్రాయర్ సొరుగులో నాన్న డైరీ, కొ... పాస్ బుక్కులు ఉన్నాయి. డైరీలో ... రసీదులు, కొన్ని ముఖ్యమైన కాగితాలు ... నాన్నగారు వ్రాసుకున్న కొన్ని కవితలు ఉన్నాయి ... వాటన్నింటినీ చూడగానే నాలో దుఃఖం మ... సారి కన్నీరుగా మారింది. నా కన్నీరుపడి కొ... కాగితాలు తడికి ఉబ్బాయి.

"ఒరేయ్ బాబూ, ఏమిటిది? మిగతావాళ్లకి ధైర్యం చెప్పవలసిన నువ్వే యిలా?" బాబా... మాటలతో కొంత సర్దుకున్నాను. డైరీలో అక్క...డక్కడా కొంత చదివాం. ఎటువంటి కొ... సమాచారమూ తెలియలేదు. మళ్లీ సర్దుతు...డగా, నీరసంతో తూలి పడబోయి తమాయి...చుకున్నాను. కానీ నా చేతిలో పుస్తకాలు క్రింద...డ్డాయి. దాంతో మా నాన్నగారి డైరీ అట్ట ఊ... ఓ కాగితం ఎగురుతూ అమ్మ కాళ్ల దగ్గర పడిం... దానిని చదువుతున్న అమ్మ ముఖకవళిక... మారటం గమనించాను. పూర్తిగా చదివి నా... ఇచ్చింది. అది చదివిన నాకూ ఆశ్చర్యం క...గింది. జహంగీర్ అనే వ్యక్తికి ఓ లక్ష రూ...యలు మా నాన్నగారు యిచ్చినట్టు దాని... వ్రాసి ఉంది. దానిమీద ఎవరి సంతకాలు లే... కానీ తేదీ వేయబడి, మా నాన్నగారి దస్తూరీ... వ్రాయబడిన ఉత్తరం అది.

"జహంగీరా? ఇతనెవరు? నాన్నకిలాం... పేరుగల ఫ్రెండు ఉన్నట్టు నాకు తెలీదే" అన్నా... దానిని బాబాయికిస్తూ. అది చూసి బాబా...

కూడా చాలా ఆశ్చర్యపోయాడు.

''నేనెప్పుడూ మాట వరసకు కూడా యితని పేరు మీ నాన్నగారి దగ్గర వినలేదు'' అంది అమ్మ మరోసారి ఆ కాగితం చూస్తూ.

''చూసారా, మనం వెతకటం ఎంత మంచిదయిందో. ప్రతీమనిషికి చెప్పుకోలేని అవసరాలు, విషయాలు చాలా ఉంటాయి. కొన్ని బయట పడతాయి. కొన్ని మరణానంతరం బయట పడతాయి. కొన్ని శాశ్వతంగా తెరమరుగవుతాయి. మనిషి లేని తరువాత మాట మాట్లాడే మనుషులుంటారు. ఇలా ఇంకెవ్వరికీ తెలియని విషయాలు సమాధి చేసేసి, ఏమీ తెలీనట్టు ఆ ఊపే ఎత్తక పెద్ద మనుషుల్లా చెలామణీ అవుతుంటారు. నాకు కూడా తెలియని విషయాలు మీ నాన్న వద్ద ఉన్నాయంటే నాకింకా ఆశ్చర్యం కావటం లేదు. ఏదిఏమైనా ఈ జహంగీర్ ఎవరో కనుక్కోవాలి'' అన్నాడు బాబాయి.

''నిజమే బాబాయ్. నువ్వీ మాట అనకపోతే, ఈ జహంగీర్ సంగతి అసలు మాకు తెలిసేదే కాదు. నీకు మేము చాలా బుణపడి ఉన్నాం బాబాయ్'' అంటున్న నాతో - నన్ను మరీ వేరు చేసినట్లు మాట్లాడకురా. బుణాలు, కృతజ్ఞతలు బయటవాళ్లకు గానీ, బంధువులకు ఉండకూడదు'' అని ఒక నిమిషం ఆగి

''మీ నాన్న పాతడైరీలలో ఎక్కడైనా ఈ జహంగీర్ తగులుతాడేమో-'' అన్నాడు.

కొన్ని వెతికాం. ఆ కాగితం పిన్ వేసి ఉన్న రోజు డైరీలో-

''అత్యవసర పరిస్థితులలో జహంగీర్‌కు లక్ష రూపాయలు యివ్వవలసి వచ్చింది. ఎంతో నచ్చచెప్పినా అంతట నేను యిస్తేనేగాని వాడు తీసుకోలేదు. చివరకు తీసుకున్నాడు గానీ, ఈ విషయం మూడో వ్యక్తికి తెలియకూడదనే షరతుతో. అందుకే యింతకుమించి వివరాలేమీ వ్రాయలేకపోతున్నాను. ఈ కారణం చేతనే ఈ విషయం గురించి నా భార్యకు కూడా ఏమీ చెప్పలేని వాడనవుతున్నాను. నాకు జ్ఞాపకం ఉన్నంతలో నా శ్రీమతికి చెప్పకుండా దాచిన ముఖ్యమైన విషయం యిదే కావచ్చు'' అని వ్రాసి ఉంది.

డైరీలో వాక్యాలను పైకి చదువుతున్న నేను, చివరి వాక్యం చదివి అమ్మవైపు చూసాను. అమ్మ దుఃఖాన్ని తట్టుకోలేక ఏడుస్తూ గదిలోకి వెళ్లిపోయింది. దానితో ఆ వేళకు ఆ విషయాన్ని అంతటితో ఆపేశాము.

★ ★ ★

''ఒరేయ్ రఘు, ఆ జహంగీర్ విషయం ఏమైనా తెలుస్తుందేమో చూడండి. మరో విషయం, ఈ సంగతి విని మీ అమ్మ మనసు బాధపడినట్టుంది. అమ్మని బాధపెట్టే విషయం ఏదీ ఆవిడ దగ్గర ప్రస్తావించకండి. దీని గురించి ఆవిడ దగ్గర ఇంకెప్పుడూ చర్చించవద్దు'' బస్సు బయలుదేరుతుండగా బాబాయి చెప్పిన మాటలివి.





ఆనాటినుండి తరచూ బాబాయ్ ఫోన్ చేస్తూనే ఉన్నాడు. ఫోన్ చేసినప్పుడల్లా జహంగీర్ గురించి అడుగుతూనే ఉన్నాడు. కానీ మాకు అతని గురించి ఏ సమాచారమూ దొరకలేదు. నాన్న మరణం విషయం తెలిసి పలకరించటానికి వచ్చిన నాన్న స్నేహితులు కూడా ఈ పేరు ఎప్పుడూ వినలేదనే అన్నారు. ఇంక ఈ విషయం గురించి ఏమీ తెలీదనే అనుకున్నాము. కాలం నడుస్తోంది. బాబాయ్ మా మంచి చెడ్డలు కనుక్కోవటం కొనసాగుతూనే ఉంది. ఫోన్ చేసినప్పుడల్లా జహంగీర్ గురించి ఏమైనా తెలిసిందా అనే బాబాయి ప్రశ్న, ఏమీ తెలియలేదనే మా జవాబు.

''కాలం ఎంత వేగంగా తిరుగుతోంది. అప్పుడే మీ నాన్న సంవత్సరీకాలు వచ్చేస్తున్నాయి. ఈసారి సంవత్సరీకాలకి అయ్యే ఖర్చు మొత్తం నేనే పెట్టుకుంటాను. మీరు కాదనటానికి వీల్లేదు'' బాబాయి మాటలు విని నా నోట మాట రాలేదు. ఎంత చెప్పినా వినలేదు. నేనుండగా ఖర్చు నువ్వు పెట్టటమేమిటి అంటే వినలేదు. చివరకు అతి కష్టం మీద సగం ఖర్చు పెట్టుకోవటానికి ఒప్పందం కుదిరింది. నిజానికి అసలు అదీ నాకిష్టం లేదు. కానీ తప్పలేదు.

బాబాయ్ వాళ్ళ ఊరు వెళ్లిన మర్నాడే ఫోను వచ్చింది. బాబాయ్‌కి హార్ట్ ఎటాక్ అని విని చాలా బాధపడ్డాను.

''నిన్ననేకదరా ఇక్కడనుండి వెళ్లింది. ఏంటో అంతా విచిత్రంగా ఉంటోంది. ఇలాంటి

ఎస్.ఎస్.వి.ఎ.కె. కుమార్

వార్తలు యింకా ఎన్ని వినాలనో ఈ ీవితం. ఊహించని వన్నీ జరుగుతున్నాయి. '... నమరు దులు బతకగోరును, దాయాదు... చావ గోరును' అంటారు కానీ, మీ బాబా... దీనిని నిజంకాదని నిరూపించారు. ఆయన మనపై చూపిన శ్రద్ధ మరువలేనిది. ఎవరో ద... ఆత్మీ యుణ్ణి కోల్పోయినట్టుంది'' అంది అ...

వెంటనే ప్రయాణమయ్యాను. ...త్రిప్ర యాణం చేసి వచ్చి నీరసంగా ఉంద... డుట. కాళ్లు లాగుతున్నాయని అన్నాడుట. ...ద్రపోతే సర్దుకుంటుంది అని పడుకున్నాడు... అదే అతని జీవితంలో చివరి రాత్రి అని ...వరూ హించలేదు. లోకం తెల్లవారి వెలుగును చూసిందిగానీ, ఆయన ప్రాణం చీకటిలోనే కల్సిపోయింది.

''ఎంత అదృష్టం. 'అనాయాసేన మరణం, వినా దైన్యేన జీవనం' అని ఎందరికి సాగుతుంది యిలా. ఇదీ ఒక రకంగా పూర్వజన్మ సుకృతమే. ఎవరిచేతా చేయించుకోకుండా, మాటపడకుండా దర్జాగా వెళ్లి పోయాడు.''

## జస్ట్ ట్వంటీ వన్!

**అవును రేఖకి ఇప్పుడు జస్ట్ 21 ఇయర్... అదేనండీ ఆమెకి 'ఖూబ్‌సూరత్' పిక్చర్‌కిగాను బెస్ట్ యాక్ట్రెస్... ఫిలింఫేర్ అవార్డు వచ్చి ట్వంటీ వన్ ఇయర్స్ అయిందండీ! అ...నా సరే ఇప్పటికీ కాలేజీ గాళ్‌లా కనిపించే ఈమె ప్రౌఢ అంటే ఎవరయినా నమ్ముతారా?**

-గీత శ్రీనివాస్

''ఆ, అయినా బాధ్యతలు తీరిపోయి... తరువాత ఎంతత్వరగా పోతే అంత మంచిది. ...ండి బావుకునేది ఏముంది, బాధలు తప్ప ఈ సాంసారిక జీవితం నుండి విముక్తుడవట... ంటే అదృష్టం ఏముంది''


''భలే చెప్పారు. ఎంతయినా గోపాల... కాత కుడులెండి. మంచివాడు కాబట్టే యింత ...నా యాసంగా కడతేరిపోయాడు''

ఇలా ఒక్కొక్కడు ఒక్కొక్క... టా అంటూ, అతని అదృష్టాన్ని, మంచితనాన్ని ...గు డుతున్నారు.

ఒకాయన బాబాయ్ వాళ్లబ్బాయితో ... ట్లా డుతున్నారు. ఆయనను ఎక్కడో చూసిన ...ర్తు వస్తోంది కానీ ఎక్కడో గుర్తురావట్లేదు. కాసేపయిన తరువాత ఆయనే దగ్గరకు వచ్చి పలకరించారు.

''నేను, మీ నాన్నా డిగ్రీ చదివే రోజులలో స్నేహితులం. నా పేరు సత్యమూర్తి. నేను చదువు నిమిత్తం అమెరికా వెళ్లి అక్కడే సెటిలైపోయాను. మొన్నీమధ్యనే వచ్చాను.

మీ నాన్న పోయాడనీ, యిదిగో యిప్పుడే వింటున్నాను. ఏంతో, అన్నదమ్ముల్లాంటివాళ్లు వెళ్లిపోయారు. నేనే మిగిలిపోయాను వీళ్లని యిలా చూస్తూ'' అంటూ బాధపడ్డారు.



నాన్న డిగ్రీ ఫోటోలో ఆయనను చూసినట్లు అప్పుడే గుర్తువచ్చింది.

సత్యమూర్తిగారు చిన్ననాటి సంగతులు కూడా పనిగా చెప్పారు. ఆయన తన స్నేహితులిద్దర్నీ పదే పదే తలుచుకున్నారు.

వాళ్ల కాలేజీ సంగతులు చెప్తూ- అన్నట్టు మీకే సంగతి తెలుసా. గోపాలానికి ఒక ముద్దు పేరు కూడా ఉండేది. వీడు డిగ్రీ చదివే రోజులలో ఒక సాయిబ్బులమ్మాయి చుట్టూ కొంత కాలం తిరిగేవాడు. అది చూసి వీడికి జహంగీర్ అని ముద్దు పేరు పెట్టాము.

కానీ వాడి బాధ చూసి రూములోనే అలా పిలిచేవాళ్లం. అదయినా ఎక్కువకాలం కాదులే. అందుకే వీడికీ పేరున్నట్టు ఇంకెవ్వరికీ తెలీదు. మళ్లీ యిదిగో ఆ రోజులన్నీగుర్తు వస్తున్నాయి''- సత్యమూర్తిగారి మాటలు వింటున్న నాకు నెత్తిమీద పెద్ద సుత్తిపెట్టి ఎవరో కొడుతున్నట్టు అనిపించింది.

అంటే, ఈ జహంగీర్ బాబాయేనా? తరచు క్షేమ సమాచారం కనుక్కునే నెపంతో జహంగీర్ గురించి ఏమైనా తెలిసిందేమోనని కనుక్కున్నది యిందుకా? ఈ విషయం నాన్నకు, తనకు తప్ప మరెవ్వరికీ తెలియకపోవటంతో ఎంత తేలిగ్గా తప్పించుకున్నాడు.

పొరపాటున నాన్న ఈ విషయం ఎక్కడైనా ప్రస్తావించారేమోనని ఎంత పగడ్బందీగా డైరీలు అన్నీ వెతికించాడు? ఇంక ఏ రకంగానూ ఈ విషయం బయట పడదని నిశ్చయించుకుని జహంగీర్‌కు ఎంత బాగా సమాధి కట్టేసాడు.

పైగా నాన్నగారి సంవత్సరీకాల ఖర్చు పెట్టుకుంటానంటూ ఎంత బాగా మేకప్ చేసాడు. ఒక వేళ మరి ఎక్కడైనా ఈ విషయం బయటపడితే తను ఏమి చేసేవాడో ననిపించింది.

మొత్తానికి ఈ విషయం తెలీకుండానే వెళ్లిపోయాడు.

ఇంక యిప్పుడు తెలిసి ఏం లాభం? అంటే యింతకాలం బాబాయి మామీద చూపిన ప్రేమ విలువ లక్ష రూపాయలన్న మాట.

సరిగ్గా అదే సమయంలో దూరంగా ఆత్రేయ గారి పాట వినిపిస్తోంది- ''పోయినోళ్లు అందరూ మంచోళ్లు, ఉన్నోళ్లు పోయినోళ్ల తీపి గురుతులు''

*